కవిత అక్రమ అరెస్ట్ అప్రజాస్వామికం

ములకలపల్లి: నిరసన వ్యక్తం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

అన్నపురెడ్డిపల్లి : నిరసన తెలుపుతున్న నాయకులు

పినపాక : ఏడూళ్ల బయ్యారం క్రాస్‌రోడ్డు వద్ద..

సారపాక, మార్చి 16: బీఆర్ఎస్ నాయకురాలు, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత అక్రమ అరెస్టును ఖండిస్తూ మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు రేగా కాంతారావు నాయకత్వంలో శనివారం సారపాక ప్రధాన కూడలిలో బీఆర్ఎస్ నాయకులు నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేశారు. అనంతరం ప్రధాని నరేంద్రమోడీ దిష్టిబొమ్మను దగ్ధం చేసి మోడీ డౌన్ డౌన్ అంటూ నినాదాలు చేస్తూ నిరసన వ్యక్తం చేశారు.

అన్నపురెడ్డిపల్లి, మార్చి 16 : ఎమ్మెల్సీ కవిత అక్రమ అరెస్టును ఖండిస్తూ మండలంలో బీఆర్ఎస్ నాయకులు నిరసన తెలిపారు. శనివారం మండల కేంద్రంలోని ప్రధాన సెంటర్‌లో నాయకులు నల్లబ్యాడ్జీలు ధరించి, నిరసన తెలిపారు. కేంద్ర ప్రభుత్వం, ప్రధాని మోడీకి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. కొత్తూరి వెంకటేశ్వరరావు, వీరబోయిన వెంకటేశ్వర్లు, భారత రాంబాబు, పానుగంటి రాఘవులు, చల్లా రాంబాబు, పెద్ద గౌండ్ల పుల్లారావు, చిరంజీవి, కృష్ణ, శ్రీను, పాల్గొన్నారు.

టేకులపల్లి, మార్చి 16 : కవిత అరెస్టును నిరసిస్తూ మండలం కేంద్రంలో బీఆర్ఎస్ నాయకులు బానోత్ హరిసింగ్‌నాయక్, బోడ బాలునాయక్, బానోత్ రామానాయక్ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. నాయకులు బానోత్ కిషన్‌నాయక్, మాలోత్ పూల్‌సింగ్‌నాయక్, భూక్య లాలునాయక్, శంకర్‌నాయక్, ప్రసాద్ పాల్గొన్నారు.

ఇల్లెందు, మార్చి 16: లోక్‌సభ ఎన్నికల ముందు కేవలం రాజకీయ కక్షతోనే ఎమ్మెల్సీ కవితను అక్రమంగా అరెస్ట్ చేశారని బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే బానోత్ హరిప్రియ ధ్వజమెత్తారు. శనివారం పట్టణంలోని జగదాంబ సెంటర్ వద్దనున్న తెలంగాణ తల్లి విగ్రహం ఎదుట బీఆర్ఎస్ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. దిండిగాల రాజేందర్, సత్యనారాయణ, రమేశ్, పోషం, రాజేశ్, కౌన్సిలర్లు జేకే శ్రీను, పద్మావతి, అనిత, పద్మ, తార తదితరులున్నారు.

ములకలపల్లి, మార్చి 16 : ఎమ్మెల్సీ కవిత అక్రమ అరెస్టును ఖండిస్తూ బీఆర్ఎస్ మండల కమిటీ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో శనివారం నిరసన చేపట్టారు. మండల అధ్యక్షుడు మోరంపూడి అప్పారావు, ఎంపీపీ మట్ల నాగమణి, సీనియర్ నాయకులు శనగపాటి సీతరాములు, కొండవీటి రాజారావు, కొమరయ్య, బిక్కుమల్ల సుధాకర్, పుష్పాల చంద్రరావు, బైటి రాజేశ్, వాడే నాగరాజు, క్రిష్ణ, రమేశ్ పాల్గొన్నారు.

చండ్రుగొండ, మార్చి 16 : కేంద్ర ప్రభుత్వ సంస్థ ఈడీతో కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం రాష్ట్రంలో రాజకీయాలు చేస్తోందని జడ్పీటీసీ కొణకండ్ల వెంకటరెడ్డి విమర్శించారు. శనివారం బీఆర్ఎస్ మండల కమిటీ ఆధ్వర్యంలో జాతీయ రహదారిపై ఎమ్మెల్సీ కవిత అరెస్టును నిరశిస్తూ ఆందోళన కార్యక్రమం చేపట్టారు. బీఆర్ఎస్ మండల అధ్యక్షులు దార వెంకటేశ్వరరావు, సూర వెంకటేశ్వరరావు, భూపతి రమేశ్, గుగులోత్ శ్రీనివాస్ నాయక్, రామరాజు, రమేశ్, గపార్‌మియా, సత్తి నాగేశ్వరరావు, శ్రీను, బాద్‌షా, శ్రావణ్‌కుమార్ పాల్గొన్నారు.

అశ్వారావుపేట, మార్చి 16 : ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేస్తూ కేంద్ర ప్రభుత్వం రాజకీయ స్వార్థం కోసం బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవితను అక్రమంగా అరెస్ట్ చేసిందని ఎంపీపీ జల్లిపల్లి శ్రీరామ్మూర్తి, వైఎస్ ఎంపీపీ చిట్లూరి ఫణీంద్ర, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు సత్యవరపు సంపూర్ణ ధ్వజమెత్తారు. రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్‌ను ఎదుర్కోలేక బీజేపీ కుట్రలు చేస్తూ అక్రమ అరెస్ట్‌లకు పాల్పడుతుందని మండిపడ్డారు. స్థానిక రింగ్ రోడ్డు సెంటర్లో కళ్లకు నల్ల రిబ్బన్ కట్టుకుని విన్నూత్నంగా నిరసన తెలిపారు. గొడవర్తి వెంకటేశ్వరరావు, మోటూరి మోహన్, జోత్స్యబాయ్, నారం రాజశేఖర్, చిప్పనపల్లి బజారయ్య, శ్రీను, ధర్మారావు, తాళం సూరి, వెంకన్నబాబు, గోవింద్, హరి, కలపాల సురేష్, కాంతారావు, బాలి కిరణ్, చరణ్, జుజ్జూరపు రాంబాబు పాల్గొన్నారు.

పినపాక, మార్చి16: ఎమ్మెల్సీ కవితను ఈడీ అధికారులు అరెస్ట్ చేయడం అప్రజాస్వామికమని బీఆర్ఎస్ శ్రేణులు ఆరోపించారు. శనివారం కవిత అరెస్టును నిరశిస్తూ ఏడూళ్లబయ్యారం క్రాస్‌రోడ్డులో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో నిర్వహించిన ధర్నాలో పాల్గొని మాట్లాడారు. ఎంపీపీ గుమ్మడి గాంధీ, పీఏసీఎస్ చైర్మన్ వర్మ, ఆత్మ చైర్మన్ భద్రయ్య, టీఆర్ఎస్ నాయకులు భవానీశంకర్, దొడ్డా శ్రీనివాస్‌రెడ్డి, కొండేరు రాము, కామేష్, సత్తిబాబు, గణేష్, సుధాకర్‌రెడ్డి పాల్గొన్నారు.

మణుగూరుటౌన్, మార్చి16: ఎమ్మెల్సీకవితను ఈడీ అధికారులు అరెస్ట్ చేయడం అప్రజాస్వామికమని బీఆర్ఎస్ నాయకులు మండిపడ్డారు. పట్టణంలోని ప్రధాన రహదారిపై నల్ల కండువాలతో రాస్తారోకో నిర్వహించి నిరసన వ్యక్తం చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ.. రాబోయే సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో బీఆర్ఎస్ పార్టీని ఎదుర్కొనే దమ్ము లేక కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు బీజేపీ, కాంగ్రెస్‌పార్టీలు అక్రమ కేసులు పెట్టి లబ్ధిపొందాలని చూస్తున్నాయన్నారు. మండల బీఆర్ఎస్ నాయకులు తాళ్లపల్లి యాదగిరిగౌడ్, ముద్దంగుల కృష్ణ, ఆవుల నర్సింహారావు, ఏనిక ప్రసాద్, హర్షవర్దన్, జావిద్ పాల్గొన్నారు.

కొత్తగూడెం అర్బన్, మార్చి 16: అక్రమ అరెస్టులతో కేసీఆర్ కుటుంబాన్ని భయపెట్టలేరని కొత్తగూడెం మాజీ ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు స్పష్టం చేశారు. తెలంగాణ ఉద్యమంలో ఇలాంటి కేసులెన్నింటినో ఉద్యమ నేత కుటుంబం ఎదుర్కొన్నది గుర్తుచేశారు. ఎమ్మెల్సీ కవితకు బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు అండగా ఉంటారని స్పష్టం చేశారు. ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత అక్రమ అరెస్టుకు నిరసనగా వనమా ఆధ్వర్యంలో కొత్తగూడెంలో శనివారం భారీ నిరసన ప్రదర్శన చేపట్టారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా బస్టాండ్ సెంటర్‌లో పెద్ద పెట్టున నినాదాలు చేశారు. కోనేరు సత్యనారాయణ (చిన్ని),బదావత్ శాంతి, భూక్యా సోనా, దూడల బుచ్చయ్య, కొల్లు పద్మ, కొట్టి వెంకటేశ్వర్లు, అన్వర్‌పాషా, అనుదీప్, మోరె భాస్కర్, సత్యనారాయణ, యూసుఫ్, నవతన్, క్లాసిక్ దుర్గ, రతన్ నాయక్, మోతి, తొగరు రాజశేఖర్, రాజేంద్రప్రసాద్, దుర్గేశ్, హుస్సేన్, దూడల కిరణ్, జానీ, సింధు, గౌస్, మజీద్, రాజేందర్, పెయింటర్ రాజేశ్, హమీద్, హైమద్, పూర్ణ, బాచీ, అరుణ్, కరాటే శ్రీను, శివ, నరేందర్ పాల్గొన్నారు.

చెక్‌డ్యాం నిర్మాణ పనులకు శంకుస్థాపన

దుమ్ముగూడెం, మార్చి 16: మండలంలోని లచ్చిగూడెం, గుర్రాలబైలు గ్రామాల్లో రూ.6.60కోట్ల నిధులతో నిర్మించే చెక్‌డ్యాం నిర్మాణ పనులకు ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు శనివారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ 400 ఎకరాల ఆయకట్టుకు నీరు అందించే సామర్థ్యం కలిగిన చెక్ డ్యాం నిర్మిస్తున్నామన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ రేసు లక్ష్మి, జడ్పీటీసీ తెల్లం సీతమ్మ, బీఆర్ఎస్ మండల అధ్యక్ష, కార్యదర్శులు అన్నె సత్యనారాయణమూర్తి, కణితి రాముడు, లచ్చిగూడెం మాజీ సర్పంచ్ ఇర్పా చంటి, నాయకులు దామెర్ల శ్రీనివాసరావు, కల్లూరి ఆదినారాయణ, కెల్లా శేఖర్, శీలం చలపతి, గంగరాజు పాల్గొన్నారు.

అన్నదాన పథకానికి రూ. 2లక్షలు వితరణ

భద్రాచలం, మార్చి16: భద్రాచలం సీతారామచంద్రస్వామి దేవస్థానంలో నిర్వహిస్తున్న ఉచిత అన్నదాన పథకానికి హైదరాబాద్‌లోని సనత్‌నగర్‌కు చెందిన శ్రీమన్నారాయణ, నాంచారమ్మ దంపతులు చేరొక రూ.లక్ష శుక్రవారం ఆలయ అధికారి లింగాల సాయిబాబాకు అందజేశారు. శనివారం ఉదయం రామయ్యను దర్శించుని ఆలయ ప్రాంగణంలోని ఉపాలయాలను సందర్శించి, తీర్థ, ప్రసాదాలు స్వీకరించారు.

రామయ్యకు స్వర్ణ తులసి పూజలు

భద్రాచలం, మార్చి 16: భద్రాచలం సీతారామచంద్రస్వామి దేవస్థానంలో శనివారం అంతరాలయంలోని మూలవరులకు 108స్వర్ణ పుష్పాలతో అర్చకులు అర్చన జరిపారు. తెల్లవారుజామున స్వామికి సుప్రభాత సేవ, ఆరాధన, ఆరగింపు, సేవాకాలం, నిత్య పూజలు జరిపారు. అనంతరం స్వామివారి నిత్యకల్యాణ మూర్తులను బేడా మండపానికి తీసుకొచ్చి నిత్యకల్యాణం నిర్వహించారు. కల్యాణంలో పాల్గొన్న దాతలకు స్వామి వారి ప్రసాదాలు, శేష వస్త్రాలను అందజేశారు.

'పోషకాహారం తీసుకోవాలి'

ఆళ్లపల్లి, మార్చి 16: గర్భిణులు, బాలింతలు పోషక విలువలు కలిగిన ఆహారం తీసుకోవాలని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ విజయకుమారి అన్నారు. శనివారం పోషణ పక్వాడ సందర్భంగా మర్కోడు సెక్టారులోని కిచ్చనపల్లి అంగన్‌వాడీ కేంద్రంలో తల్లులు, గర్భిణులకు పోషకాహారంపై అవగాహన కల్పించారు. శిరీష, జయశ్రీ, విజయ, జయచిత్ర పాల్గొన్నారు.

బాలాజీ వేంకటేశ్వరస్వామి కల్యాణం

అన్నపురెడ్డిపల్లి, మార్చి 16 : మండల కేంద్రంలోని శ్రీబాలాజీ వేంకటేశ్వరస్వామి దేవాలయంలో స్వామి కల్యాణ వేడుకలను వైభవంగా నిర్వహించారు. ఆలయ ప్రధాన పురోహితుడు ప్రసాదాచార్యులు వేదమంత్రాల నడుమ శాస్త్రోక్తంగా కల్యాణం జరిపించారు. భక్తులు ఆలయంలో పూజలు చేసి, కల్యాణం తిలకించి, తీర్థప్రసాదాలను స్వీకరించారు.

అన్నపురెడ్డిపల్లి ఎస్సైగా చంద్రశేఖర్

అన్నపురెడ్డిపల్లి, మార్చి 16: అన్నపురెడ్డిపల్లి ఎస్సైగా సీహెచ్ చంద్రశేఖర్ శనివారం బాధ్యతలు చేపట్టారు. కొత్తగూడెం సీసీఎస్ నుంచి బదిలీపై అన్నపురెడ్డిపల్లి వచ్చారు. ప్రస్తుతం ఇక్కడ పనిచేస్తున్న ఎస్సై షాహీనా కొత్తగూడెం వీఆర్‌కు బదిలీపై వెళ్లారు. ఎస్సై చంద్రశేఖర్‌కు ప్రజాప్రతినిధులు, పోలీస్ సిబ్బంది శుభాకాంక్షలు తెలిపారు.

బ్రహ్మోత్సవాలను విజయవంతం చేయాలి

అన్నపురెడ్డిపల్లి, మార్చి 16: అన్నపురెడ్డిపల్లి శ్రీబాలాజీ వేంకటేశ్వర స్వామి దేవాలయ బ్రహ్మోత్సవాలను విజయవంతం చేయాలని ఎమ్మెల్యే జారే ఆదినారాయణ అన్నారు. శనివారం స్థానిక ఆలయంలో నిర్వహించిన సమావేశంలో ఆయన బ్రహ్మోత్సవాల గోడ పత్రిక ఆవిష్కరించారు.

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

టేకులపల్లి, మార్చి 16 : మండల వ్యాప్తంగా ఆదివారం విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతుందని, వినియోగదారులు సహకరించాలని బొమ్మనపల్లి సబ్‌స్టేషన్ విద్యుత్‌శాఖ ఏఈ బుజ్జికన్నయ్య కోరారు. ఉదయం 9గంటల నుంచి మధ్యాహ్నం12గంటల వరకు నిలిపివేస్తున్నట్లు తెలిపారు. మండల ప్రజలు గమనించి సహకరించాలని కోరారు.

సింగరేణి సంస్థ సహకారం మరువలేనిది

చండ్రుగొండ, మార్చి 16 : ప్రజల దాహార్తి తీర్చడం కోసం సింగరేణి సంస్థ సహకారం మరువలేనిదని జిల్లా పరిషత్ కోఆప్షన్ సభ్యులు సయ్యద్ రసూల్, ఎంపీటీసీ లంకా విజయలక్ష్మి అన్నారు. శనివారం తిప్పనపల్లి పంచాయతీ సింగరేణి సంస్థ సహకారంతో నిర్మించిన వెయ్యిలీటర్ల వాటర ప్లాంట్‌ను ప్రారంభించి, రూ.4లక్షల అంచనా వ్యయంతో కలెక్టర్ ఫండ్‌తో నిర్మించనున్న వాటర్‌పైప్ నిర్మణానికి భూమి పూజ చేశారు.

మధ్యాహ్న భోజన పథకంలో మెనూ పాటించాలి

చండ్రుగొండ, మార్చి 16 : ప్రభుత్వ పాఠశాలల్లో అమలవుతున్న మధ్యాహ్నభోజన పథకంలో నిర్వాహకులు మెనూ పాటించాలని ఎంపీడీవో అశోక్ సూచించారు. శనివారం స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మధ్యాహ్న భోజన పథకం వంటలను ఆయన పరిశీలించారు. వంటలు వండే సమయంలో పరిశుభ్రతను పాటించాలన్నారు.

యువకుడి ఆత్మహత్య

పాల్వంచ రూరల్, మార్చి 16: ఉద్యోగం రాలేదనే ఆవేదనతో ఓ యువకుడు ఆత్మహత్య చేసుకున్న ఘటన పాల్వంచ మండలంలో చోటుచేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం.. మండలంలోని తోగ్గూడేనికి చెందిన అజ్మీరా ప్రవీణ్ (25)కు తండ్రి లేడు. తల్లి మాత్రమే ఉంది. డిగ్రీ పూర్తి చేసిన అతడు అదే గ్రామంలోని తన మామ జర్పుల మోహన్‌రావు వద్ద చిన్న చిన్న పనులు చేస్తూ జీవిస్తున్నాడు. ఈ క్రమంలో ఉద్యోగాల కోసం ప్రయత్నాలు చేస్తున్నప్పటికీ అవి ఫలించడం లేదు. దీంతో మనస్తాపం చెందిన ఈ నెల 13న రాత్రి గడ్డి మందు తాగాడు. స్థానికులు అతడికి అదే రోజు రాత్రి కొత్తగూడెంలో చికిత్స జరిపించారు. పరిస్థితి విషమించడంతో మెరుగైన చికిత్స కోసం ఈ నెల 15న ఖమ్మంలోని ప్రైవేటు ఆసపత్రిలో చేర్పించగా చికిత్స పొందుతూ శనివారం మృతిచెందాడు. మృతుడి మామ ఫిర్యాదు మేరకు పాల్వంచ రూరల్ పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

ఎదురుకాల్పుల్లో మావోయిస్టు హతం

కొత్తగూడెం క్రైం, మార్చి 16: ఛత్తీస్‌గఢ్ ఏజెన్సీలో మావోయిస్టులు, భద్రతా దళాలకు మధ్య శనివారం జరిగిన ఎదురుకాల్పుల్లో ఒక మావోయిస్టు హతమైనట్లు సమాచారం. ఛత్తీస్‌గఢ్ రాష్ట్రం కాంకేర్ జిల్లా సరిహద్దుల్లో మావోయిస్టులు సమావేశమవుతున్నట్లు పోలీస్ అధికారులకు సమాచారం అందింది. దీంతో భద్రతా దళాలు సెర్చింగ్ ఆపరేషన్ నిర్వహిస్తుండగా చిల్‌పారస్ అడవుల్లో మావోయిస్టులు తారసపడి కాల్పులు జరిపారు. దీంతో వెంటనే అప్రమత్తమైన జవాన్లు ఎదురు కాల్పులు జరిపాయి. ఈ ఘటనలో ఒక మావోయిస్టులు హతమైనట్లు పోలీస్ వర్గాల ద్వారా తెలిసింది. ఘటనా స్థలం నుంచి మావోయిస్టుల ఆయుధ, వస్తు సామగ్రిని జవాన్లు స్వాధీనపరుచుకున్నారు.

బోరుబావుల తవ్వకాలకు శంకుస్థాపనలు

జూలూరుపాడు, మార్చి 16: వేసవిలో తాగునీటి ఎద్దడి నివారణ కోసం వైరా ఎమ్మెల్యే రాందాస్‌నాయక్ జూలూరుపాడు మండలానికి పలు బోరు బావులను మంజూరు చేసినట్లు సహకార సంఘం అధ్యక్షుడు లేళ్ల వెంకటరెడ్డి శనివారం తెలిపారు. వెంగన్నపాలెం, కరివారిగూడెం, తవిశిగుట్ట, దుబ్బతండా గ్రామాల్లో బోరుబావుల తవ్వకాలు, చేతిపంపుల నిర్మాణాలకు ఆయన శంకుస్థాపనలు చేశారు.

వృద్ధాశ్రమంలో పండ్లు, మెడికల్ కిట్ల పంపిణీ

చుంచుపల్లి, మార్చి 16: తెలంగాణ సీనియర్ సిటిజన్ అసోసియేషన్ ఆధ్వర్యంలో స్థానిక జ్యోతి అనాథ వృద్ధాశ్రమంలో విద్యానగర్ కాలనీకి చెందిన వున్నం నారాయణ వర్ధంతి సందర్భంగా ఆయన సతీమణి రంగవర్ధని మెడికల్ కిట్లు, పండ్లు పంపిణీ చేశారు.

టెన్త్ విద్యార్థులకు పరీక్ష కిట్ల వితరణ

కొత్తగూడెం సింగరేణి, మార్చి 16: కొత్తగూడేనికి ఫ్రెండ్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆనందఖని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల టెన్త్ విద్యార్థులకు సింగరేణి జీఎం పర్సనల్ బసవయ్య చేతుల మీదుగా శనివారం పరీక్ష కిట్లు అందజేశారు.

పెద్దమ్మతల్లి ఈవోగా సుదర్శన్‌కు అదనపు బాధ్యతలు

పాల్వంచ రూరల్, మార్చి 16: మండలంలోని కేపీ-జగన్నాథపురంలోని పెద్దమ్మ తల్లి ఆలయ ఈవోగా సుదర్శన్ శనివారం అదనపు బాధ్యతలను స్వీకరించారు. పెద్దమ్మతల్లి ఆలయ ప్రస్తుత ఈవో రజనీకుమారి వ్యక్తిగత కారణాలతో సెలవుపై వెళ్లారు. దీంతో మణుగూరు నీలకంఠేశ్వరస్వామి ఆలయ ఈవో జీ.సుదర్శన్ శనివారం పెద్దమ్మ తల్లి ఆలయ ఈవోగా అదనపు బాధ్యతలను చేపట్టారు.

'చిరుధాన్యాల్లోనే పోషకాలు అధికం'

లక్ష్మీదేవిపల్లి, మార్చి 16: చిరుధాన్యాల్లోనే ఐరన్, ఫైబర్, ప్రొటీన్ జింకు వంటి పోషకాలు ఎక్కువగా ఉంటాయని ఐసీడీఎస్ సీడీపీవో కనకదుర్గ పేర్కొన్నారు. పోషణ్ పక్వాడ్ ప్రోగ్రాంలో భాగంగా మండలంలోని సాటివారిగూడెం అంగన్‌వాడీ కేంద్రంలో శనివారం నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ఆమె మాట్లాడారు.

త్రివేణి పాఠశాలలో యాక్టివిటీ డే

పాల్వంచ, మార్చి 16: పాల్వంచలోని త్రివేణి పాఠశాలలో ఆక్టివిటీ డేని విద్యార్థులు ఉత్సాహంగా జరుపుకున్నారు. పాఠశాలలోని ప్రీ ప్రైమరీ విభాగపు ఉపాధ్యాయులైన అనూష, గౌతమి, అరుణ పర్యవేక్షణలో ఆయా తరగతుల విద్యార్థులతో తయారు చేయించిన యాక్టివిటీలను ప్రదర్శనంగా ఉంచారు.

పంచాయతీ షాపుల అద్దెకు రేపు వేలం

కొత్తగూడెం టౌన్, మార్చి 16: 2024-25, 2025-26 ఆర్థిక సంవత్సరాలకు సుజాతనగర్ పంచాయతీ కార్యాలయానికి సంబంధించిన 4 షాపులను అద్దెకు ఇచ్చేందుకు ఈ నెల 18న వేలం నిర్వహించనున్నట్లు కార్యదర్శి ఒక ప్రకటనలో తెలిపారు.

న్యాయవాదులు విజ్ఞానాన్ని పెంపొందించుకోవాలి

జిల్లా జడ్జి వసంత్ పాటిల్

మణుగూరుటౌన్, మార్చి 16: న్యాయవాదులు చట్టాలపై అవగాహనతోపాటు విజ్ఞానాన్ని పెంపొందించుకోవాలని జిల్లా జడ్జి వసంత్ పాటిల్ అన్నారు. శనివారం మణుగూరు ఫస్ట్‌క్లాస్ జ్యూడీషియల్ కోర్టు ఆవరణలో బార్ అసోసియేషన్, అఖిల భారత న్యాయవాదుల సంఘం సౌజన్యంతో నూతనంగా ఏర్పాటు చేసిన శ్రీఅన్నసముద్రం శరత్‌చంద్రవారి స్మారక న్యాయ గ్రంథాలయాన్ని ప్రారంభించారు. అనంతరం కోర్టు ఆవరణలో జరిగిన మెగా లోక్ అదాలత్‌లో మాట్లాడారు. న్యాయవాద వృత్తి ఎంతో గౌరవప్రదమైనదని, భారత రాజ్యాంగానికి కట్టుబడి ప్రతి న్యాయవాది వృత్తిలో రాణించాలన్నారు. జిల్లా జడ్జిని బార్ కౌన్సిల్ సభ్యులు, న్యాయవాదులు శాలువాలతో సత్కరించారు. కార్యక్రమంలో బార్ అసోసియేషన్ సభ్యులు రమేష్, మణుగూరు మెజిస్ట్రేట్ మీసాల వెంకటేశ్వర్లు, డీఎస్పీ వంగా రవీందర్‌రెడ్డి, బార్ అధ్యక్షుడు ఎం.శ్రీనివాసరావు, న్యాయవాదులు చిర్ర రవికుమార్, పానుగోటి కిషన్‌రావు, పోశం భాస్కర్, సర్వేశ్వరరావు, కవిత, సావిత్రి, పద్మావతి, చిర్ర సరస్వతి, వాసవి, సంధ్య, శైలజ, విజయలక్ష్మి, రుద్ర వెంకట్, నగేష్‌కుమార్, అన్వేష్, సాంబ పాల్గొన్నారు.

గ్రంథాలయాన్ని ప్రారంభిస్తున్న జిల్లా జడ్జి

పేదింటి ఆడబిడ్డలకు వరం కల్యాణలక్ష్మి

బూర్గంపహాడ్, మార్చి 16: పేదింటి ఆడబిడ్డలకు కల్యాణలక్ష్మి, షాదీముబారక్ ఆర్థిక భరోసా ఇస్తున్నాయని పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు అన్నారు. మండల కేంద్రమైన బూర్గంపహాడ్ తహసీల్దార్ కార్యాలయంలో 33 మంది లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి చెక్కులను పంపిణీ చేశారు. జమలారెడ్డి, రాంనరేశ్, నర్సింహారావు, ముత్తయ్య, పోతిరెడ్డి వెంకటేశ్వరరెడ్డి, పోతిరెడ్డి వెంకటేశ్వరరెడ్డి, కృష్ణారెడ్డి, లక్ష్మీనారాయణరెడ్డి పాల్గొన్నారు.

చెక్కులను పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే పాయం

ఆళ్లపల్లి, మార్చి 16: మండలంలో 19 మంది లబ్ధిదారులకు శనివారం పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు రైతు వేదికలో లబ్ధిదారులకు చెక్కులను అందజేశారు.

చెక్‌డ్యాం నిర్మాణానికి శంకుస్థాపన

కరకగూడెం, మార్చి 16: మండలంలోని కల్వలనాగారం గ్రామ సమీపంలోని పెద్దవాగుపై రూ.12.60కోట్లతో చేపట్టనున్న చెక్‌డ్యాం నిర్మాణ పనులకు పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు శంకుస్థాపన చేశారు. నాగప్రసాద్, తెల్లం వెంకటేశ్వరరావు, రమేష్‌బాబు, సక్రూ, హెక్బల్ హుస్సేన్, ఎర్ర సురేష్, భూక్యా రాందాస్, బిజ్జా రామనాథం పాల్గొన్నారు.

మణుగూరుటౌన్, మార్చి16: దిశ మణుగూరు మండల అధ్యక్షురాలుగా నియమితులైన ఉప్పాడి అనితను ఎమ్మెల్యే సన్మానించారు.

లోక్ అదాలత్‌లో జిల్లాలో 3,36,784 కేసుల పరిష్కారం

కొత్తగూడెం టౌన్, మార్చి 16: సత్వర న్యాయం కోసమే జాతీయ లోక్ అదాలత్ నిర్వహిస్తున్నట్లు ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి భానుమతి పేర్కొన్నారు. జిల్లా ప్రధాన న్యాయమూర్తి, లీగల్ సర్వీసెస్ అథారిటీ చైర్మన్ పాటిల్ వసంత్ ఆదేశాల మేరకు జిల్లా కోర్టు భవన సముదాయంలోని ప్రాంగణంలో శనివారం నిర్వహించిన జాతీయ లోక్ అదాలత్‌లో ఆమె మాట్లాడారు. జిల్లా వ్యాప్తంగా 3,36,784 కేసులు పరిష్కారమైనట్లు చెప్పారు. వివిధ కేసుల్లో బాధితులకు రూ.4.75 కోట్ల పరిహారాన్ని అందించినట్లు వివరించారు. న్యాయమూర్తులు బత్తుల రామారావు, సుచరిత, సాయిశ్రీ, శివనాయక్, బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి రావిలాల రామారావు, డీఎస్పీ అబ్దుల్ రెహమాన్, డిప్యూటీ చీఫ్ లీగల్ ఎయిడ్ కౌన్సిల్‌నిరంజన్‌రావు, తోట మల్లేశ్వరరావు, లక్కినేని సత్యనారాయణ పాల్గొన్నారు.

నకిలీ విత్తనాలపై అన్నదాతల ఆగ్రహం

ఇల్లెందు రూరల్, మార్చి 16 : ఫెర్టిలైజర్ షాపుల యజమానులపై అన్నదాతలు ఆగ్రహం వెళ్లగక్కుతున్నారు. శనివారం మండలంలోని కొమరారంలో కొంతమంది రైతులు నకిలీ విత్తనాలపై విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా బాధిత రైతులు మాట్లాడారు. నకిలీ విత్తనాలతో మోసపోయామని వెంటనే ప్రభుత్వం కంపెనీతో పాటు డీలర్లపై చర్యలు తీసుకోవాలన్నారు. అజ్మీర రవికుమార్, గుగులోత్ భద్రు, దరావత్ శ్రీను, లక్ష్మణ్, బాలు, భాస్కర్, మూడ్ శ్రీను, ఇర్ప నాగేశ్వరరావు, హనుమంతరావు, వీరయ్య, రమేశ్, కోటేశ్, అజ్మీర రమేశ్, భూక్య పాష, గుగులోత్ సీతారాం పాల్గొన్నారు.

ముగిసిన కమ్యూనిటీ సింగింగ్ శిక్షణ శిబిరం

కొత్తగూడెం సింగరేణి, మార్చి 16: భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ సింగరేణి కాలరీస్ డిస్ట్రిక్ట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈ నెల 12 నుంచి 16 వరకు కోల్‌బెల్టు పరిసర ప్రాంతాల్లోని వివిధ జిల్లాల నుంచి వచ్చిన సింగరేణి పాఠశాల, ప్రైవేట్ పాఠశాలల విద్యార్థులకు నిర్వహించిన సింగింగ్ శిక్షణ శిబిరం శనివారంతో విజయవంతంగా ముగిసింది.

విద్యార్థిని చితకబాదిన స్పెషల్ ఆఫీసర్

కొత్తగూడెం ఎడ్యుకేషన్, మార్చి 16: అర్బన్ రెసిడెన్షియల్ పాఠశాల స్పెషల్ ఆఫీసర్ ఆ స్కూల్లోని ఓ చిన్నారిని చితకబాదిన ఘటన కొత్తగూడెంలో ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. ఆ పాఠశాలలో ఐదో తరగతి చదువుతున్న బొమ్మెర భానుప్రసాద్ ఈ నెల 13న భోజనం చేస్తున్న సమయంలో కూర వేసుకునే విషయంలో చిన్న పొరపాటు చేశాడు. దీంతో ఆగ్రహించిన స్కూల్ స్పెషల్ ఆఫీసర్ రాంబాయి తరగతి గదిలో ఉన్న విద్యార్థి భానుప్రసాద్‌ను బయటికి తీసుకొచ్చి చెంపలపై కొట్టి చెవులను పిండేశారు. కాగా, తమ కుమారుడిని చూసేందుకు శనివారం ఉదయం అతడి తల్లిదండ్రులను పాఠశాలకు వెళ్లారు. వారిని చూడగానే బాలుడు కన్నీళ్లు పెట్టుకున్నాడు. దీంతో ఆరా తీయగా అసలు విషయం చెప్పాడు. వెంటనే తల్లిదండ్రులు ప్రశ్నించగా.. 'మీకు దిక్కున్న చోట చెప్పుకోండి..' అని స్పష్టంచేశారు. పైగా వారి పట్ల కూడా దుర్భాషలాడారు. దీంతో తల్లిదండ్రులు నేరుగా సదరు విద్యార్థిని తీసుకొని డీఈవో కార్యాలయానికి వెళ్లి డీఈవోకు ఫిర్యాదు చేశారు. 1098 స్త్రీ, శిశు సంక్షేమ శాఖ టోల్‌ఫ్రీ నంబర్‌కు కాల్ చేసి ఫిర్యాదు చేశారు. చైల్డ్ ఇన్ఫో లైన్ సభ్యులు భవాని, త్రివేణి వెంటనే స్పందించి ఆ పాఠశాలకు వెళ్లారు. స్పెషల్ ఆఫీసర్ రాంబాయిని, విద్యార్థులను, తల్లిదండ్రులను విచారించారు. ఈ ఘటనపై స్పెషల్ ఆఫీసర్‌ను వివరణ కోరగా.. తాను ఆ విద్యార్థిని ఒక దెబ్బ కొట్టిన మాట వాస్తవమేనని, ఆ బాలుడే తనను తాను గోర్లతోటి రక్కుకున్నాడని, తల్లిదండ్రులు కూడా ఉద్దేశపూర్వకంగానే ఇలా చేస్తున్నారని సమాధానమిచ్చారు.

ఆరు గ్యారంటీలు అమలు చేస్తాం..


సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే 'జారే'

అశ్వారావుపేట, మార్చి 16 : ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన 6 గ్యారంటీలను ప్రభుత్వం ఏర్పడిన 100 రోజుల్లోనే అమల్లోకి తీసుకొచ్చామని ఎమ్మెల్యే జారే ఆదినారాయణ స్పష్టం చేశారు. అనతికాలంలోనే నియోజకవర్గ అభివృద్ధికి రూ.17.75 కోట్ల నిధులను ప్రభుత్వం నుంచి మంజూరు చేయించినట్లు చెప్పారు. స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శనివారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఏజెన్సీ ప్రాంతం ఎక్కువ ఉన్న నియోజకవర్గంలో ముఖ్యంగా తాగునీరు, వైద్యం, విద్యాభివృద్ధికి అధిక ప్రాధాన్యతనిస్తున్నట్లు చెప్పారు.

అన్నపురెడ్డిపల్లి, మార్చి 16: మండలంలోని పెంట్లం గ్రామంలో శ్రీబీరప్ప, కామరాతిదేవి, అక్క మహంకాళీ, చెల్లి చంద్రావతి దేవీ, దేవతామూర్తుల వారి నూతన విగ్రహాల ప్రతిష్ఠామహోత్సవానికి ఎమ్మెల్యే జారే ఆదినారాయణ, మాజీ ఎమ్మెల్యే తాటి వెంకటేశ్వర్లు ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు.

పొట్టి శ్రీరాముల సేవలు స్ఫూర్తినీయం

అశ్వారావుపేట టౌన్, మార్చి 16: అమరజీవి పొటి శ్రీరాములు ఆంధ్ర రాష్ట్రం కోసం ప్రాణత్యాగం చేశారని, ఆయన ఉద్యమ స్ఫూర్తి భవిష్యత్ తరాలకు ఆదర్శనీమని ఎంపీపీ జల్లిపల్లి శ్రీరామ్మూర్తి, ఆర్యవైశ్యసంఘం మండల ఉపాధ్యక్షులు జల్లిపల్లి లోకనాథ్ గుప్తా, వాసవీ క్లబ్ అధ్యక్షులు దేవరాజులు పేర్కొన్నారు. స్థానిక సంత మార్కెట్ వద్ద పొట్టి శ్రీరాములు జయంతి వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు.

కాంగ్రెస్‌కు మాజీ జడ్పీ చైర్మన్ రాజీనామా

కరకగూడెం, మార్చి 16: మాజీ శాసనసభ్యుడు, ఉమ్మడి ఖమ్మం జిల్లా మాజీ జడ్పీ చైర్మన్ చందా లింగయ్య దొర శనివారం కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేశారు. ఈ మేరకు ఆయన శనివారం కరకగూడెం మండలంలోని తన స్వగ్రామం చిరుమళ్ల గ్రామంలో ఆదివాసీ సంఘాల నాయకులతో కలిసి విలేకర్ల సమావేశంలో మాట్లాడారు. 45 సంవత్సరాలుగా ఆదివాసీ ప్రాంత ప్రజల అభివృద్ధి కోసం పని చేశానన్నారు. పార్టీ నియంతృత్వ పోకడలకు నిరసనగా రాజీనామా చేస్తున్నట్లు ఆయన వెల్లడించారు. తన రాజీనామా లేఖను అధిష్ఠానానికి అందజేయనున్నట్లు ఆయన వివరించారు. కార్యక్రమంలో ఆదివాసీ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

మన రాష్ట్రం మన పత్రిక
నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
Classifieds
WANTED
★ఇంటర్, డిగ్రీ చదివి ఖాళీగా ఉన్న వారికి కంప్యూటర్ & ఇంగ్లీష్ కోర్సులు నేర్పి, కార్పొరేట్ సంస్థలలో ఉద్యోగ అవకాశాలు చూపించబడును. 7997997364/5.
NT-327958-All

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారింమ కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

మన రాష్ట్రం మన పత్రిక
నమస్తే తెలంగాణ
నమస్తే తెలంగాణ దినపత్రికలో
చందా కొరకై మరియు పత్రికా పంపిణీలో
ఏమైన సమస్యలు ఉంటే సంప్రదించగలరు
సెల్ : 9182777073
నమస్తే తెలంగాణ దినపత్రికలో అన్ని రకాల
ప్రకటనలు (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు సంప్రదించగలరు
సెల్ : 9182777616

సంక్షిప్తం

పరిసరాల పరిశుభ్రత పాటించాలి

మణుగూరుటౌన్, మార్చి16: క్షయ వ్యాధిగ్రస్తులు తమ పిల్లలకు దూరంగా ఉండాలని, పరిసరాల పరిశుభ్రత పాటించాలని మణుగూరు పీహెచ్‌సీ వైద్యులు నిశాంత్‌రావు అన్నారు. శనివారం మణుగూరు పీహెచ్‌సీలో సిబ్బందికి అవగాహన కల్పించారు. స్వాతి ఎన్‌జీవో ప్రభాకర్, సీహెచ్‌వో వెంకటేశ్వర్లు, సూపర్‌వైజర్లు, ఏఎన్ఎంలు, ఎంఎల్‌హెచ్‌సీలు, అంగన్‌వాడీ సూపర్‌వైజర్లు పాల్గొన్నారు.

పద్మగూడెంలో సింగరేణి వైద్యశిబిరం

మణుగూరుటౌన్, మార్చి16: మణుగూరు ఏరియా సింగరేణి వైద్యవిభాగం, సింగరేణి సేవాసమితి సంయుక్త ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని పద్మగూడెంలో శనివారం వైద్యశిబిరం నిర్వహించారు. ఏరియా ఆస్పత్రి వైద్యులు రవికుమార్ గ్రామస్తులతో మాట్లాడుతూ.. వ్యక్తిగత, పరిసరాల పరిశుభ్రతపై గ్రామస్తులకు అవగాహన కల్పించారు. అనంతరం గ్రామస్తులకు వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఆస్పత్రి స్టాఫ్ నర్సు సౌందర్యవతి, రాము, నవీన్ పాల్గొన్నారు.

టెన్త్ విద్యార్థులు ఏ గ్రేడ్ సాధించాలి

భద్రాచలం, మార్చి 16: గిరిజన సంక్షేమ శాఖ ఆశ్రమ పాఠశాలల్లో టెన్త్ చదువుతున్న గిరిజన విద్యార్థులు ఏకాగ్రతతో పరీక్షలు రాసి ఏ గ్రేడ్ సాధించాలని భద్రాచలం ఐటీడీఏ పీవో ప్రతీక్ జైన్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎలాంటి మాల్ ప్రాక్టిస్‌కు ఆస్కారం లేకుండా ప్రశాంతంగా పరీక్షలు నిర్వహించాలన్నారు.

కుష్ఠు గుర్తింపునకు సర్వే

పర్ణశాల, మార్చి 16: దుమ్ముగూడెం మండల పరిధిలోని పర్ణశాల పీహెచ్‌సీ వైద్యాధికారి రేణుకారెడ్డి ఆధ్వర్యంలో వైద్యసిబ్బంది పలు గ్రామాల్లో కుష్ఠు గుర్తింపు, నివారణపై సర్వే చేపట్టారు. ఇంటింటికీ వెళ్లి గ్రామస్తులతో మాట్లాడారు. దేహంపై ఎవరికైనా రాగి రంగు మచ్చలు ఉంటే వారిని ఆసుపత్రికి సిఫార్సు చేశారు. డీపీఎంవో సత్యనారాయణ, హెచ్‌ఏ నాగేశ్వరరావు, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

చలివేంద్రం ప్రారంభం

భద్రాచలం, మార్చి 16: పట్టణంలోని పాత మార్కెట్ ఏరియాలోని కాపు సంఘం కార్యాలయంలో కాపు సంఘం బాధ్యులు మారెడ్డి శివాజీ ఆధ్వర్యంలో శనివారం చలివేంద్రాన్ని ప్రారంభించారు. శివాజీ మాట్లాడుతూ కొన్నేళ్లుగా చలివేంద్రాన్ని ఏర్పాటు చేసి ప్రజల దాహార్తిని తీరుస్తున్నామని తెలిపారు.

కల్యాణలక్ష్మి చెక్కుల పంపిణీ

గుండాల, మార్చి 16: మండలంలో 73 మంది లబ్ధిదారులకు తహసీల్దార్ కార్యాలయంలో శనివారం కల్యాణలక్ష్మి చెక్కులను ఎంపీపీ ముక్తి సత్యం అందజేశారు. జడ్పీటీసీ వాగబోయిన రామక్క, తహసీల్దార్ ఇమ్మానియేల్, ఆర్ఐలు నాగేశ్వరరావు, జోగయ్య, ఎంపీటీసీలు కృష్ణారావు, రాజేశ్వరి, పర్శిక పద్మ, రామ్మోహన్‌సింగ్ పాల్గొన్నారు.

ఇసుక లారీ డ్రైవర్ల ధర్నా

దుమ్ముగూడెం, మార్చి 16: ఇసుకను లోడింగ్, అన్‌లోడింగ్ చేస్తున్న లారీ డ్రైవర్లు ధర్నా చేసిన ఘటన తూరుబాక ఇసుక ర్యాంపు వద్ద శనివారం చోటుచేసుకున్నది. రోడ్డు పర్మిట్ లేకపోవడం వల్ల భద్రాచలం వచ్చే దారిలో ఏపీలోని ఎటపాక పోలీస్‌స్టేషన్ వద్ద లారీలను నిలిపివేస్తున్నారని, ఈ సమస్యను సంబంధిత టీఎస్ ఎండీసీ అధికారులు పట్టించుకోకుండా వెళ్లిపోయారని డ్రైవర్లు ఆవేదన వ్యక్తం చేశారు.

సోంపల్లిలో 'అమ్మ ఆదర్శ పాఠశాల' కమిటీ ఎన్నిక

బూర్గంపహాడ్, మార్చి 16: మండల పరిధిలోని సోంపల్లి ప్రాథమికోన్నత పాఠశాలలో హెచ్ఎం మోహన్ అధ్యక్షతన 'అమ్మ ఆదర్శ పాఠశాల' నూతన కమిటీని శనివారం ఎన్నుకున్నారు. చైర్మన్‌గా తోకల అనిత, ప్రతి తరగతి నుంచి ముగ్గురు విద్యార్థుల తల్లులను సభ్యులుగా ఎన్నుకున్నారు. కమిటీ కన్వీనర్‌గా పాఠశాల హెచ్ఎం వ్యవహరిస్తున్నారు. పండగ రాములు, గాదె నర్సిరెడ్డి, బాగి వెంకట్రావు, నస్కూరి లక్ష్మీనారాయణ, ఉపాధ్యాయులు సైదులు, రవి, తిరుపతమ్మ పాల్గొన్నారు.